# మెప్మా ఆర్పీల్లో వేతన సంబురం

- మరోసారి వేతనం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం
- రూ.4వేల నుంచి రూ.6వేలు చేస్తూ ఇటీవల జీవో విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న మెప్మా ఆర్పీలు
- జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 89 మందికి ప్రయోజనం
- సీఎం కేసీఆర్ తమ కష్టాన్ని గుర్తించారంటూ కృతజ్ఞతలు

డోర్నకల్, అక్టోబర్ 1: మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ఆర్పీలకు రాష్ట్ర సర్కారు తీపి కబురు తెలిపింది. వారి వేతనాలను రూ.4వేల నుంచి రూ.6వేలకు పెంచుతూ ప్రభుత్వం గత నెల 26వ తేదీన జీవో విడుదల చేసింది. దీంతో మెప్మా ఆర్పీల కుటుంబాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారు. సమైక్య పాలనలో మెప్మా ఆర్పీల గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలకు పనిచేసేవారు. పట్టణంలో పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్న వారి సేవలను స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ గుర్తించారు. పట్టణాల్లో మహిళా సంఘాల బలోపేతానికి ఆర్పీల పాత్ర కీలకం. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. పట్టణంలో బ్యాంకు లింకేజీ, బుక్ కీపింగ్, వీధి వ్యాపారులకు రుణాల మంజూరు వంటివి చేస్తుంటారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో మొత్తం 89 మంది మెప్మా ఆర్పీలు పనిచేస్తున్నారు. మహబూబాబాద్‌లో 52, తొర్రూరులో 16, మరిపెడలో 11, డోర్నకల్‌లో 10 మంది ఉన్నారు. 2019, జనవరిలో రూ.4వేలు పెంచి, ఇప్పుడు 2023, సెప్టెంబర్‌లో రూ.6వేలు చేశారు. అదనంగా రూ.2వేల వేతనం పెంచారు. దీంతో జిల్లాలోని 89మంది లబ్ధి పొందనున్నారు. వేతన పెంపుతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి కృతజ్ఞతలు చెబుతున్నారు.

### సీఎం కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం



పదహారు ఏళ్లుగా మెప్మా ఆర్పీగా పని చేస్తున్న. మెప్మా ఆర్పీల కష్టం గుర్తించిన సీఎం కేసీఆర్ సార్ రెండు సార్లు వేతనం పెంచారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. మహిళా సంఘాలు అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆర్పీల కుటుంబాలు రుణ పడి ఉంటాం.

– ఎస్‌కే జహెరా, మెప్మా ఆర్పీల రాష్ట్ర కోశాధికారి

### తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే..



డోర్నకల్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు వీవోఏగా రూ.180వేతనం ఉన్నప్పటి నుంచి పనిచేస్తున్నాను. మున్సిపాలిటీ అయ్యాక మెప్మా ఆర్పీగా రూ.4వేలు వేతనం ఇచ్చిండ్రు. ఇప్పుడు రూ.6వేలకు పెంచిన సీఎం కేసీఆర్ సార్‌కు కృతజ్ఞతలు. ఏ ప్రభుత్వాలు మాకు వేతనాలు పెంచలేదు. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ సార్ పెంచారు.

– ఉపేంద్ర, మెప్మా ఆర్పీ, డోర్నకల్

## ఎనిమిది క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



గార్ల పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన పీడీఎస్ బియ్యాన్ని చూపుతున్న ఎస్సై బానోత్ వెంకన్న

గార్ల, అక్టోబర్ 1: పీడీఎస్ బియ్యాన్ని గార్ల పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఎస్సై బానోత్ వెంకన్న కథనం ప్రకారం.. గోపాలపురం నుంచి ఎనిమిది క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని బొలెరో వాహనంలో తరలిస్తుండగా పట్టుబడిన్నారు. నిందితులు లక్ష్మీనారాయణ, సాయిని పట్టుకుని, బొలెరో వాహనం, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, పోలీసుస్టేషన్‌కు తరలించి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### ఇసుక ట్రాక్టర్..

దంతాలపల్లి, అక్టోబర్ 1: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం జాజిరెడ్డిగూడెం నుంచి పెద్దముప్పారానికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## డీసీఎం, ఆటో ఢీ.. ఐదుగురికి గాయాలు

గూడూరు, అక్టోబర్ 1: డీసీఎం, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని మర్రిమిట్ట గ్రామ శివారులో ఆదివారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి మేఘ్యాతండాకు చెందిన భూక్య రాములు, భూక్య విజేందర్, భూక్య సతీశ్, భూక్య రాజన్న (ఆటో డ్రైవర్) లకావత్ సోములు కొత్తగూడ మండలంలోని గుంజేడు జాతరకు అమ్మవారి దర్శనం చేసుకుని ఆటోలో తిరిగి తండాకు బయల్దేరారు. ఈ క్రమంలో గూడూరు మండలంలోని మర్రిమిట్ట అటవీప్రాంతంలో ఆగి ఉన్న డీసీఎంకు వెనుక నుంచి వస్తున్న ఆటో పక్క నుంచి ఢీకొంది. ఈ ఘటనలో ఐదుగురు గాయపడగా, సమాచారం అందుకున్న పోలీసులు స్థానిక సీహెచ్‌సీ దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ కే.శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 1: పరిసరాలు, రహదారుల పరిశుభ్రత పరిరక్షణ అందరిదని జిల్లా కలెక్టర్ కే.శశాంక అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ కటంగూరి ప్రసన్నారాణి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో కలెక్టర్ కే.శశాంక, అదనపు కలెక్టర్ డేవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఇంటి పరిసరాలతో పాటు రహదారులు, ఖాళీ ప్రాంతాల్లోనూ ఎటువంటి చెత్తను వేయకుండా స్వచ్ఛతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే రానున్న తరాల వారికి స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలుగుతామని తెలిపారు. పరిశుభ్రత కోసం నెలలో ఒక్క రోజు ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలని రోజు వారీ చెత్త సేకరణలో భాగంగా ప్రతి మహిళ మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ వాహనం వచ్చినప్పుడు ఇంటిలో నుండి వెలువడిన తడి, పొడి చెత్తలను మున్సిపాలిటీ వాహనంలో వేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీహరి, రాజేశ్, మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని స్వచ్ఛభారత్‌లో చీపురు పట్టిన కలెక్టర్ శశాంక

## ముగిసిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 1: నాలుగో రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ముగిశాయి. మూడురోజులుగా జరుగుతున్న 4వ రాష్ట్ర స్థాయి అండర్ 14, 17, బాలబాలికల ఫెన్సింగ్ పోటీల్లో విజేతలకు ముఖ్యఅతిథిగా గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రావు పాల్గొని మెడల్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే పట్టుదలను జాతీయస్థాయిలో కూడా చూపించి మన రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఫెన్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దుబ్బ రాము మాట్లాడుతూ అండర్ 17లో హిప్పీ బాలికల విభాగంలో డీ దీక్షిత పెద్దపల్లి గోల్డ్ మెడల్, జీ సిరివెన్నెల సిల్వర్ మెడల్, టీ త్రివేణి ఆదిలాబాద్ బ్రాంజ్ మెడల్, బాలుర విభాగంలో మేడ్చల్ జిల్లా ఆకాంక్ష గోల్డ్ మెడల్, వర్షిత్ సిల్వర్ మెడల్, విరాజ్ బ్రాంజ్ మెడల్, సంజయ్ మేడ్చల్ బ్రాంజ్ మెడల్, కైవసం చేసుకున్నట్లు తెలిపారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీ కవిత

## సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు భరోసా

### ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత

మహబూబాబాద్/ఇనుగుర్తి, అక్టోబర్ 1 : రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్‌తో భరోసా కలుగుతుందని మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ కవిత సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం నిర్విరామంగా కొనసాగుతోందని, ఆరోగ్యశ్రీలో చికిత్సలు పొందలేని రోగులకు చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని కోరారు. మహబూబాబాద్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఇనుగుర్తి మండలంలోని చిన్న నాగారానికి చెందిన ఆలకుంట్ల సంపత్‌కు రూ.25వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బయ్యారం బీఆర్ఎస్ నాయకుడు భూక్య ప్రవీణ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి బైరు వినయ్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య బాలాజీ ఉన్నారు.

## రామన్న పర్యటనపై సన్నాహక సమావేశం

### మంత్రి కేటీఆర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్, అక్టోబర్ 1 : రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 6న నగర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణితో కలిసి ఆయన కేటీఆర్ పర్యటనపై ప్రభుత్వ శాఖల అధికారులతో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ నెల 6న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉంటాయన్నారు. వాటికి సంబంధించిన శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ ఉదయం పర్యటిస్తారని, అనంతరం తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో భారీ స్థాయిలో నిర్వహించే సంక్షేమ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని చెప్పారు. రెండు నియోజకవర్గాల పరిధిలో మంత్రి కేటీఆర్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో వస్తుందన్నారు. సమస్యలు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ICICI, HDFC, AXIS, INDUSLND బ్యాంక్స్ క్రెడిట్ కార్డ్స్ సేలింగ్ కోసం ఎక్స్‌పీరియన్స్ & ఫ్రెషర్స్ లేడీ టెలికాలర్స్ కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్, జాబ్ లోకేషన్-హన్మకొండ. సెల్: 8886188690. NTW-5678

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమిషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

RENT



★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565